సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 152 | గురువారం, 23 అక్టోబర్ 2025

తెలుసా.. తెలుసా..



## కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ మృతి

4






# బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

త్వరలో జరుగనున్న లింఘాలఘణపురం మండలం జీడికల్ శ్రీరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషాతో కలిసి వివిధ శాఖల అధికారులతో ఆలయం వద్ద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ.. వచ్చే నెల 4 నుంచి 17 న జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. 10వ తేదీన జరిగే స్వామి కల్యాణనికి అన్నిశాఖల అధికారులు సమన్వయంగా పని చేయాలన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ వివిధ శాఖల సమన్వయంతో గత జాతరను విజయవంతంగా నిర్వహించామని, ఈ సారి కూడా ప్రత్యేక దృష్టితో అన్ని శాఖల అధికారులు వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు జనగామ ఆర్డీవో గోపీరామ్‌ను స్పెషల్ అధికారిగా నియమించామని తెలిపారు. అలాగే కంట్రోల్ రూమ్ రూమును కూడా




ఏర్పాటు చేసి ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తగు చర్యలు తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. మెడికల్ సిబ్బంది, మెడిసన్స్, అంబులెన్స్ అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో డీసీపీ రాజ మహేందర్ నాయక్, ఆర్డీవో గోపిరామ్, డీపీఓ స్వరూప, ఆలయ చైర్మన్ నరసింహులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీ, డైరెక్టర్లు, విద్యుత్, ఇంజనీరింగ్, మెడికల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఇండ్ల నిర్మాణాలు స్పీడప్ చేయాలి

## కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**లింగాలగణపురం, మన చౌరాస్తా :** మండలంలోని బండ్లగూడెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ నిర్మాణాలను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు. మొత్తం ఎన్ని నిర్మాణాలు ఈ గ్రామంలో జరుగుతున్నాయని, ఏ ఏ దశలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకుని వాటిని పరిశీలించారు. లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతంగా చేయాలన్నారు. దశల వారీగా నిర్మాణాలను త్వరగా పూర్తి చేస్తూ.. ప్రభుత్వం అందించే ఆర్థిక ఆసరాను పొందాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

## మరొకరికి తీవ్ర గాయాలు



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన బచ్చనపేట మండలంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని బండనాగారానికి చెందిన ఇద్దరు యువకులు నల్ల రాజేందర్ రెడ్డి (23), ఈదులకంటి రమేష్ రెడ్డి పాల బిల్లు డబ్బుల కోసం వెళ్లి వస్తుండగా ఆయిల్ ట్యాంకర్ ను ఢీకొన్నారు. ఈ ఘటనలో నల్ల రాజేందర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా.. మరో యువకుడు ఈదులకంటి రమేష్ (28)కి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జనగామకు తరలించి అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్ కు తీసుకెళ్లారు, ఘటన స్థలాన్ని బచ్చన్నపేట ఎస్సై హమీద్ పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. బృందంతో చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# పీఎస్‌లో ఓపెన్ హౌస్

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమంలో భాగంగా బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పలు పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు సుమారుగా 100 పైగా మంది విద్యార్థులు, పాల్గొన్నారు. వారికి పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ ఫంక్షన్ చట్టాలు అమలుపరుస్తున్న తీరు, కేసులు నమోదు, నేరస్తులను పట్టుకోవడం, ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి, మహిళల, పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, జరుగుతున్న సైబర్ నేరాల గురించి, పోలీస్ స్టేషన్లో ఉన్న వివిధ గదులు మరియు సీసీ కెమెరాలు ఫంక్షన్, డయల్ 100 ప్రాముఖ్యత, బ్లూ కోర్స్, పెట్రో కార్, పోలీసుల ముఖ్య విధుల గురించి తదితర అంశాల గురించి, పోలీసులు ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ, సీఈఆర్ ద్వారా ఫోన్లో రికవరీ, కమ్యూనికేషన్ విహెచ్ఎఫ్ సెట్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించిన ఎస్ఐ రాజు సిబ్బంది పాల్గొన్నారు.





# కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు నుండి కార్తీక శుద్ధ పాడ్యమి సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తుల ఎదుట మొదటి పూజ గణపతి పూజ శోత్ర మొదలుకొని దీపోత్సవాన్ని జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, మరియు ఆలయ అర్చకులు దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని సువాసినులకు ప్రసాద తాంబూలాలను అందజేసి వచ్చిన భక్తులను ఆశీర్వదించారు.



# గ్రామ కార్యదర్శిపై డీపీవోకు ఫిర్యాదు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్ చెందిన మల్టిపర్పస్ కార్మికుడు పగిడిపల్లి మల్లేశ్ తనను పంచాయతీ కార్యదర్శి ఇష్టానుసారం బూతులు తిడుతున్నట్లు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి జె.శ్రీనివాస్ తనపై ఇందిరమ్మ ఇల్లు విషయంలో కలెక్టరేట్ కు వెళ్లగా ఎందుకు వెళ్లావని అకారణంగా తనపై ఫోన్ చేసి దుర్భాషలాడాడని, ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకో అని మాట్లాడాడని అని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే ఎంపీడీఓకు వినతిపత్రం అందించినట్లు అలాగే ఉన్నతాధికారులకు ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌చార్జిగా

# లోకుంట్ల ప్రవీణ్ నియామకం

**జనగామ, మన చౌరాస్తా :** జూబ్లీహిల్స్ లో జరుగనున్న ఉప ఎన్నికలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఇంచార్జిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జూబ్లీహిల్స్ లోని ఎర్రగడ్డ డివిజన్ ప్రాంతానికి జనగామ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ లోకుంట్ల ప్రవీణ్ ను ఇంచార్జ్ గా నియమించింది. ఈ సందర్భంగా లోకుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో డివిజన్ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు



# రెండేళ్లలో రూ.1,400 కోట్లు తెచ్చిన

- ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం..
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** కాంగ్రెస్ రైతు పక్షపాతిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి, మహిళా సంక్షేమనికి కృషి చేస్తున్న, నియోజకవర్గ అభివృద్ధి కోసం రెండేళ్లలో రూ.1,400 కోట్లు మంజూరు చేసిందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషపూర్, మంగలి బండ తండా, జాఫర్ గూడెం, వెల్ది గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక అభివృద్ధి నిధులను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చానని తెలిపారు. గడిచిన 2ఏళ్లలోనే 1400కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఏడాదిలో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజల కళ్ళ ముందు ఉంచుతానని హామీ ఇచ్చారు. ఒక్క రఘునాథపల్లి మండలంలోనే ప్రతీ తండాకు పక్కా రోడ్డు ఉండాలని 30కోట్లతో అన్ని తండాలకు బిటీ రోడ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. నీడిగొండ, ఫతేషాపూర్, మాదారం మీదుగా ఖిలాషపూర్ వరకు 6కోట్లతో బిటీ రోడ్డు పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. రెండు పంటలకూ సాగునీరు అందించే బాధ్యత తన దేనని కడియం అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి కాలువల వెంట, రిజర్వాయర్ల వెంట తిరుగుతూ అధికారులతో మాట్లాడుతూ కాలువలు తీయించడం, మారమ్మత్తు పనులు చేయించడం, సిసి లైనింగ్ చేయించడం వల్ల ఈ రోజు అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలకు రెండు పంటలకు సాగు నీరు అందించగలుగుతున్నామని అన్నారు. యాసంగిలో కూడా పటేల్ గూడెం చెరువు నింపి రఘునాథపల్లి రైతులకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ప్రజలందరూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డివో, డీఆర్డివో, తహసీల్దార్, ఎంపీడీవో, ఏఈవో, డీపీఎం, ఏపీఎం, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన కొమ్మూరి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** మండలంలోని మరి ముస్త్యాల గ్రామంలో ఇటీవల మరణించిన శ్రీనాథ్ శర్మ కుటుంబాన్ని మరియు ఒగ్గు తిరుపతి కుటుంబాన్ని జనగామ డీసీసీ అధ్యక్షుడు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరు ప్రతాపరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్యకుడు మహాదేవుని శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ గౌడ్, మంజ మల్లేశం, చేరియాల అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ జీవన్ రెడ్డి,కొమురవెల్లి మండల ప్రధాన కార్యదర్శి సనాది భాస్కర్, ఎల్లయ్య, భాస్కర్ రెడ్డి, రవి, నవీన్ గౌడ్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

### దేవాలయ భూమి పూజకు ఆహ్వానం

కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామంలో ఈ నెల 31వ తేదీన జరగబోయే ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణ భూమి పూజకు జనగామ డీసీసీ అధ్యక్షుడు ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డిని ఆహ్వానించారు. ఈనెల 31న జరగబోయే దేవాలయ నిర్మాణ కార్యక్రమానికి ఆయనను ముఖ్య అతిథిగా పాల్గొనాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో ఐనాపూర్ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## పోలీస్ జాగృతితో ప్రజల్లో చైతన్యం

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ, మన చౌరాస్తా :** పోలీస్ జాగృతి కళా బృందం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పోలీస్ జాగృతి కళా బృందం సభ్యులతో వరంగల్ పోలీస్ కమిషనర్ తన కార్యాలయంలో ముచ్చటించారు. ఈ సందర్భంగా జాగృతి కళా బృందం గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఏ ఏ అంశాలపై ప్రజలకు అవగహన కల్పిస్తున్నారు మొదలైన విషయాలను సీపీ కళా బృందం ఇంచార్జి ఏ.ఎస్.ఈ నాగమణి ని అడిగి తెలుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ, మూడ నమ్మకాలు, షీటీం, డయల్ 100, మత్తు పదార్థాలపై అవగహన కల్పించే రీతిలో గ్రామీణ ప్రజలకు అర్ధమయ్యే రీతిలో కథాంశాలతో ప్రదర్శనలు ఇవ్వాలని. అదే విధంగా కేవలం కథాంశాలే కాకుండా గత మూడు సంత్సరాలు గా సంబంధించి పూర్తి వివరాలను ప్రజలకు వివరించడంతో పాటు జరిగిన నష్టలపై ప్రజలకు వివరించాలని, ముఖ్యంగా కార్యక్రమాల నిర్వహణ కోసం కళా బృందం సభ్యులు ఒక నెల ముందుగానే చక్కటి ప్రణాళికను రూపొందించుకోవడంతో పాటు, సంబంధిత అధికారుల నుండి పూర్తి సమాచాన్ని సేకరించుకోవాలని బృందం సభ్యులకు తెలపడంతో పాటు, కళా బృందం కార్యాచరణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా ఏసీపీ ఎస్. బి 2 జాన్ నర్సింహులుకు సీపీ సూచించారు. సీపీతో ముచ్చటించిన వారిలో హెడ్ కానిస్టేబుళ్ళు విలియమ్, రత్నయ్య, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ పూల్ సింగ్ తో పాటు హోంగార్డ్స్ పాల్గొన్నారు.





## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** మండలంలోని రామచంద్రగూడెం, జీడికల్, సిరిపురం, నాగారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) బుధవారం ప్రారంభించారు. తదనంతరం కళ్లెం పీఏసీఎస్ ద్వారా కళ్లెం, మాణిక్యపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు, దేవస్థాన కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టుల అందజేత

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండలం జడ్పీహెచ్ఎస్ బొమ్మెర పాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థినీ విద్యార్థులకు అందరికీ సుమారు 5000 రూపాయల విలువైన టై, బెల్టులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల మల్లారెడ్డి తన సొంత ఖర్చులతో బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు శుభ్రంగా యూనిఫామ్, షూ, టై లను ధరించి పాఠశాలకు హాజరుకావాలని ,అలాగే ప్రైవేటు విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా క్రమశిక్షణతో పాఠశాలకు హాజరై కష్టపడి చదివి బమ్మెర గ్రామ పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రామ్మోహన్ రావు , వెంకటేశ్వర్లు, నరసింహస్వామి ,యాకూబ్ పాషా ,స్వామి ,లావణ్య కుమారి , నూర్జహాన్ బేగం పాల్గొన్నారు.

## 'పత్రిక కార్యాలయంపై దాడి సరికాదు'

**హనుమకొండ, మన చౌరాస్తా :** నమస్తే తెలంగాణ దిన పత్రిక కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్ అన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదని అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్దతి కాదని హితువు పలికారు. తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చర్యలు చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భావప్రకటనా స్వేచ్ఛపై దాడి సరికాదని, అధికార పార్టీ నేతలు సంయమనం పాటించాలని మీడియాపై దాడులను ప్రోత్సహించటం సరికాదని వారికి హితువు పలికారు.




# బీసీ ఉద్యమకారుల అరెస్ట్

**జనగామ, మన చౌరాస్తా :**


బీసీ రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమిస్తున్న జనగామ బీసీ ఉద్యమకారులను గురువారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. బీసీ సంఘాలు రాజ్ భవన్ ముట్టడి పిలుపుతో పోలీసులు జనగామలోని బీసీ జేఏసీ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, మంగళంపల్లి రాజు, జయ మల్లేశం, చింతకింది మల్లేష్ లను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.




## బీసీలను మోసం చేస్తున్నరు

బీసీల 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు రాజ్ భవన్ ముట్టడికి పిలుపు ఇవ్వడంతో పోలీసులు బీసీ నాయకులను ముందుస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన చిలువేరు లింగం మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు కాంగ్రెస్ పార్టీలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తా అనడం అవివేకం అన్నారు. అరెస్టు అయిన వారిలో బుస యాదగిరి, నేతుల సత్తయ్య, గొలుసుల రవి, సుంకరి యాదగిరి, కొండ కుమార్ ఉన్నారు.

# కొమరవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ మృతి



**జనగామ, మన చౌరాస్తా :** కొమరవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమార స్వామి గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. నర్మెట మండలం మచ్చపాడు గ్రామానికి చెందిన కుమార స్వామి కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీలో మంచి పేరున్న నాయకుడిగా అందరికీ సుపరిచుడు. మచ్చపాడు గ్రామానికి సుదీర్ఘంగా సర్పంచ్‌గా పనిచేసిన కుమారస్వామి మృతి పట్ల జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నాగపరి రాజాలింగం, సీనియర్ జర్నలిస్టు, గోపా నాయకుడు కన్న పరశురాములు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# జాతీయ స్థాయి పోటీలకు ఎంజేపీ విద్యార్థులు

**హనుమకొండ, మన చౌరాస్తా :** క్రీడల్లో సత్తాచాటుతున్న హనుమకొండ జిల్లా మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులను వరంగల్ జిల్లా ఎంజెపి ఆర్ సి ఓ రాజ్ కుమార్ అభినందించారు. కబడ్డీ, సెపక్ తాక్రా, షూటింగ్ బాల్ జాతీయస్థాయి పోటీలకు పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆర్‌సీవో అభినందించి మాట్లాడారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడా స్ఫూర్తిని పెంపొందించు కోవాలన్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఎంజెపి విద్యార్థులు వీరే... సెపక్ తాక్రా పోటీలకు( ఆర్. మనీషా ), కబడ్డీ పోటీలకు(హరిప్రియ ), షూటింగ్ బాల్ పోటీలకు (అముల్య), జూనియర్ సెపక్ తాక్రా పోటీలకు( సిరి) అండ్ (తేజోమహి) ఎంపికయ్యారయ్యారు. ప్రతిభ చూపిన విద్యార్థులతో పాటు కళాశాల పీడీ ఎండి రబ్బాని, పీఈటీ శృతి, అధ్యాపక బృందాన్ని ఆర్‌సీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్టెల్లా షారోస్ రోస్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ప్రతినిధులతో సమావేశం

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో బుధవారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి, కొడకండ్ల మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా ఒక ముఖ్యమైన ఆయుధమని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేయడం ప్రతి సోషల్ మీడియా కార్యకర్త ధర్మమని పేర్కొన్నారు. ప్రజలతో నిత్యం మమేకమవుతూ, వాస్తవాలను స్పష్టంగా వివరించడం ద్వారా పార్టీపై నమ్మకాన్ని పెంపొందించాలి. తప్పుడు ప్రచారాలను సమర్థంగా ఎదుర్కొని, కాంగ్రెస్ పార్టీ తీరును సజీవంగా చూపించాలి అని సూచించారు. సమీక్ష సమావేశంలో సోషల్ మీడియా కార్యకలాపాలపై చర్చ జరగడంతో పాటు, భవిష్యత్తు వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రతి మండలంలో సమన్వయం బలోపేతం చేస్తూ, కార్యకర్తల మధ్య సమాచార పంచుకోవడాన్ని వేగవంతం చేసే నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియా మండల గ్రామ కోఆర్డినేటర్లు, యువకార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంపును ఆయన ముల్కనూర్ ఎస్సై ఎన్. రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వృద్ధులు, వికలాంగులు, నిరుపేదల కోసం రెడ్ క్రాస్ సొసైటీ మెగా క్యాంపులు నిర్వహిస్తోందని, అనుభవజ్ఞులైన వైద్యులతో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ క్యాంపులో 174 మంది గ్రామస్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మారుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల సదానందం, డబ్బా శంకర్, పోగుల శ్రీకాంత్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులు కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన పెంచుకోవాలి

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ ఏనుమాముల మార్కెట్‌ను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రొక్యూర్మెంట్ స్పెషల్ ఆఫీసర్ యాస్మిన్ బాషా ఐఏఎస్ బుధవారం నాడు జి.సంధ్యారాణి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వరంగల్, ఎ. వెంకట్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) హన్మకొండ, జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఏనుమాముల మార్కెట్‌ను సందర్శించారు. పత్తి యార్డులో రైతులు తీసుకవచ్చిన పత్తిలో నాణ్యత, తేమ శాతం ఎంత వరకు ఉంటుందో యార్డు పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కనీస మద్దతు ధర పొందడానికి, కొనుగోలు కేంద్రాలలో పత్తిని అమ్ముకోవడానికి ముందే కపాస్ కిసాన్ ఆప్ ద్వారా మీ ప్రాంత వ్యవసాయ అధికారి లేదా మార్కెట్ యార్డుల నందు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నందు సంప్రదించి స్లాట్ బుక్ చేసుకొని, స్లాట్ నిర్ధారణ అయిన తదుపరి మాత్రమే విక్రయానికి తీసుకురావాలని సూ చించారు. తదుపరి మార్కెట్ కమిటీ పరిధిలోగల శ్రీరాజ్ కాటన్ ఇండస్ట్రీస్ మిల్లును పరిశీలించి, మిల్లు యాజమానికి కపాస్ కిసాన్ యాప్ ఫ్లెక్సీలు బ్యానర్లు రైతులకు కనబడే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాంతీయ ఉప సంచాలకులు మార్కెటింగ్ వరంగల్ వి. పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి కె. సురేఖ, డిఏవో అనురాధ పాల్గొన్నారు.